
ప్రజా విశ్వంభర V3 NEWS

ఏం చేయాలనే దానిపై దక్షకు పూర్తి స్పష్టత ఉంటుంది



అక్కినేని నాగచైతన్య హీరోగా, 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న సినిమా 'వృషకర్మ'. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని డిసెంబర్ 4న విడుదల కాబోతుండగా.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనాక్షి చౌదరి ఈ సినిమాలో తన పాత్ర ఎలా ఉండబోతుందో పంచుకున్నారు. ఇందులో తాను 'దక్ష' అనే పాత్రలో కనిపిస్తానని మీనాక్షి చెప్పారు. దక్ష ఒక హిస్టరీ స్టూడెంట్ అని, పురావస్తు విభాగంలో రీసెర్చ్ చేస్తూ థీసిస్ రాస్తుంటారని తెలిపారు. సీనియర్ నటుడు జయరామ్ చేస్తున్న ప్రొఫెసర్ రంగనాథన్ దగ్గర ఆమె పనిచేస్తుందని చెప్పారు. ఇందులో తనది ఒక స్టూడెంట్ లైఫ్ లాంటిదని, తన ఆశయంతో పాటు తన ప్రొఫెసర్ ఆశయాన్ని కూడా నెరవేర్చేందుకు దక్ష ఏం చేసిందనేది సినిమాలో చూపిస్తారని వివరించారు. దక్ష చాలా పట్టుదల ఉన్న అమ్మాయి అని, ఏం చేయాలనే దానిపై స్పష్టమైన ఆలోచనతో, సూటిగా మాట్లాడే వ్యక్తిత్వం ఉన్న పాత్ర అని మీనాక్షి చెప్పారు. ఇక ఈ సినిమాలో కియారా ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా చేస్తున్నారు. ఎస్‌విసిసి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, సుకుమార్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమా రిలీజ్ దగ్గర పడుతుండటంతో, మీనాక్షి చెప్పిన ఈ విషయాలు ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని పెంచాయి.

సల్మాన్ ఖాన్‌తో పనిచేయడంతో నా చిరకాల కల నిజమైంది..

బాలీవుడ్ యంగ్ బ్యూటీ హీరా సోహల్ 'మాతృభూమి' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో అంకుర్ భాటియా పోషిస్తున్న సైనికుడి పాత్రకు భార్యగా హీరా సోహల్ కనిపించనున్నారు. సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ హీరోగా, అపూర్వ లఖియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రంలో చిత్రాంగద సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సెన్సార్ సమస్యల కారణంగా ఇన్నాళ్లు వాయిదా పడిన ఈ మూవీ..చిక్కులన్నీ దాటుకుని విడుదలకు సిద్ధమైంది. డిసెంబర్4న థియేటర్స్‌లోకి రానుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్‌లో భాగంగా.. హీరా సోహల్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సల్మాన్ ఖాన్ సరసన నటించడం తన చిరకాల కల అని, ఈ సినిమాతో అది నెరవేరిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. సెట్‌లో సల్మాన్ ఖాన్ చూపే ప్రొఫెషనలిజం, తోటి వారి పట్ల ఆయన చూపించే ప్రేమ, వినయం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఎంత పెద్ద డైలాగ్ అయినా ఆయన ఎంతో సులభంగా, వేగంగా పూర్తి చేస్తారని, సెట్‌లో ప్రతి చిన్న విషయాన్ని ఆయన గమనించే తీరు తనకు గొప్ప పాఠం నేర్పిందని.. సల్మాన్ నుంచి ఎన్నో విషయాలను నేర్చుకున్నట్లు చెప్పారు.
అంతేకాకుండా షూటింగ్ సమయంలో జరిగిన ఒక మధురమైన సంఘటనను కూడా హీరా గుర్తు చేసుకున్నారు. ఒకరోజు షూటింగ్ ముగిసిన తర్వాత యూనిట్ అంతా భోజనానికి కూర్చున్నప్పుడు, సల్మాన్ ఖాన్ స్వయంగా 'భేల్' తయారు చేసి దాదాపు 20 మందికి తన చేతులతో వడ్డించారని వెల్లడించారు. అది రుచిగా ఉందో లేదో ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకున్నారని చెప్పారు. అంతేకాదు, సెట్‌లో ఉన్న అందరికీ సల్మాన్ ఖాన్ ఖరీదైన వాచీలను కూడా బహుమతిగా ఇచ్చారని, అంత పెద్ద స్టార్ అయి ఉండి కూడా అందరి బాగోగులు దగ్గరుండి చూసుకోవడం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని హీరా సోహల్ చెప్పుకొచ్చారు.




'రామాయణ' దైవదూషణ సినిమా.. ప్రభుత్వం దర్యాప్తు చేయాలి: నటుడు నితీశ్

భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన 'రామాయణ' ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధాన పాత్రధారులు రణ్‌బీర్ కపూర్, యశ్, సాయిపల్లవిల నటనకు మంచి ప్రశంసలు వస్తున్నాయి. అయితే కొందరు బాలీవుడ్ సీనియర్ నటులు మాత్రం ఈ సినిమాలో రాముడి కన్నా, రావణుడి పాత్రకు ప్రాధాన్యమిచ్చారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. రామాయణంలోని మూలకథకు దూరంగా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఇప్పటికే ఆగ్రహం వ్యక్తం చేసిన నటుడు, మాజీ ఎంపీ నితీశ్ భరద్వాజ్, మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ చిత్రంలో రావణుడిని హీరోగా చూపిస్తూ, రాముడిని మాత్రం ఓ సాధారణ మానవుడిలా చిత్రీకరించారని ఆయన పేర్కొన్నారు. ఇది దైవదూషణతో సమానమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బి.ఆర్.చోప్రా తెరకెక్కించిన'మహాభారత్'లో కృష్ణుడిగా తనదైన నటనతో గుర్తుండిపోయారు నితీశ్. ఆయన ఓ ఇంటర్వ్యూలో 'రామాయణ' గురించి మాట్లాడుతూ, దాన్ని దురుద్దేశంతో రూపొందించిన ఓ ఎజెండా చిత్రంగా అభివర్ణించారు. ఈ సినిమా ఫండింగ్ వ్యవహారాలపై విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆయన రాముడే కాదు..

"రాముడినిఈ సినిమాలో ఓ సాధారణ, అత్యల్పమైన మనిషిగా, ఎలాంటి భావాలూ వ్యక్తం చేయలేని నిస్తేజమైన ముఖంతో చూపించారు. కానీ రాముడంటే అది కాదు.రాముడంటే మర్యాదపురుషోత్తముడు. అయోధ్యను వదిలి వెళ్తున్నప్పుడు రాముడు కన్నీళ్లు పెట్టుకున్నట్లు చూపించడం కూడా సరికాదు. ఇక్ష్వాకు వంశం పాటించిన గౌరవం, ధర్మబద్ధమైన విలువలను ఇది ప్రతిబింబించడం లేదు. మరోవైపు, రావణుడిలోని



ప్రతికూల లక్షణాలను అసలు చూపించలేదు. ఈ సినిమాలో రావణుడు మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ నాయకుడిలా కనిపిస్తున్నాడు. రావణుడి పతనానికి కారణం అతడిలోని ప్రతికూల లక్షణాలే. అతడి పాత్రను అర్థం చేసుకోవాలంటే, తనలోని చెడును కూడా చూపించాలి" అని నితీశ్ పేర్కొన్నారు.రావణుడిని న్యాయబద్ధంగా పాలించే రాజుగా చూపించారని, దీనివల్ల పుస్తకాలు చదివే అలవాటు లేని నేటి తరం యువత రావణుడు మంచోడేనని భావించే ప్రమాదముందని ఆయన అన్నారు. రావణుడు నిజంగా మంచోడైతే, తనను సంహరించడానికి విష్ణువు రాముడి అవతారం ఎత్తాల్సిన అవసరం ఎందుకొచ్చిందన్నారు. భారతీయ సంస్కృతిని, నాగరికతను ధ్వంసం చేసే లక్ష్యంతో ఈ సినిమాను విదేశీ నిధులతో తెరకెక్కించి ఉండొచ్చని, దీనిపై ప్రభుత్వం దర్యాప్తు చేయకుండా ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.

మగబిడ్డకు జన్మనిచ్చిన సమంత.. 12 ఏళ్ల క్రితం జోస్యం వీడియో వైరల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత జీవితంలో ఇప్పుడు అత్యంత సంతోషకరమైన ఘట్టం చోటుచేసుకుంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఆమె మగబిడ్డకు జన్మనిచ్చారు. నవంబర్ 19న జన్మించిన తమ కుమారుడికి దేవ్ నిడిమోరు అని పేరు పెట్టినట్లు నవంబర్ 20న సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇదే సమయంలో 12 ఏళ్ల క్రితం నాటి ఓ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. 2014లో ప్రదీప్ హోస్ట్ చేసిన 'కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా' కార్యక్రమానికి సమంత అతిథిగా వెళ్లారు. ఆ షోలో ఓ జ్యోతిషుడు ఆమె ముఖాన్ని చూసి తొలి సంతానంగా మగబిడ్డ పుడతాడని చెప్పారు. అందుకు సమంత తనకు మొదట అమ్మాయి కావాలని సరదాగా స్పందించారు. అయితే ఇన్నేళ్ల తర్వాత సమంతకు నిజంగానే మగబిడ్డ జన్మించడంతో పాత వీడియో మరోసారి చర్చలోకి వచ్చింది. '12 ఏళ్ల క్రితమే చెప్పేశారు.. జోస్యం నిజమైంది' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



మొత్తానికి చిన్నారి దేవ్ రాకతో సమంత జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.

'ఓం'లో ఎలాంటి పొలిటికల్ మెసేజ్ లేదు



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ రాజకీయాల్లోకి వస్తారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన నటించిన 'ఓం' సినిమాపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. అయితే.. ఈ చిత్రంలో ఎలాంటి రాజకీయ సందేశం లేదని దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి స్పష్టం చేశారు.సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'ఓం' కేవలం స్పై థ్రిల్లర్ మాత్రమే కాదని, అండర్‌కవర్ ఎమోషనల్ డ్రామా అని తెలిపారు. ఇందులో రెండు జానర్లు కలిసుంటాయని చెప్పారు. సినిమాలో రాజకీయ సందేశం ఏమైనా ఉందా? అన్న ప్రశ్నకు.. రాజకీయ సందేశం లేకపోయినా ప్రజలకు ఒక సందేశం ఉంటుందని సమాధానమిచ్చారు. ఇక ఈ సినిమాలో ధనుష్‌తో పాటు మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల కీలక పాత్రల్లో నటించారు. మరోవైపు ధనుష్ తన అభిమాన సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, అభిమాన సంఘం పేరును మార్చడం వంటి పరిణామాలు ఆయన రాజకీయ రంగ ప్రవేశంపై ఊహాగానాలకు మరింత ఊతమిస్తు

భారత్ ఎదురీత.. ముగిసిన రెండో రోజు ఆట..భారత్ 159/1

యశస్వి జైస్వాల్ దూకుడు.. హాఫ్ సెంచరీ పూర్తి చేసిన రాహుల్..

విశ్వంభర, స్పోర్ట్స్: వెలింగ్టన్ వేదికగా భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టులో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 368 పరుగులకు ఆలౌటైంది. రెండో రోజు ఆటను 243/5 స్కోరుతో ప్రారంభించిన కివీస్.. మరో 125 పరుగులు జోడించి ఆలౌటైంది. భారత బౌలర్లు ఉదయం సెషన్‌లోనే మిగిలిన నాలుగు వికెట్లు పడగొట్టినప్పటికీ.. అప్పటికే న్యూజిలాండ్ భారీ స్కోరు సాధించింది. ముఖ్యంగా ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు క్రీజులో నిలిచిన హెన్రీ నికోల్స్ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. అతడికి గ్లెన్ ఫిలిప్స్ కూడా తోడవడంతో తొలి రోజు భారత్ సాధించిన ఆధిక్యం పూర్తిగా తలకిందులైంది. రెండో రోజు ఆట ప్రారంభమైనప్పుడు నికోల్స్ 117 పరుగులతో, ఫిలిప్స్ 98 పరుగులతో క్రీజులో ఉన్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు అప్పటికే అజేయంగా 173 పరుగులు జోడించారు. ఉదయం ఆటలోనూ భారత బౌలర్లకు ఈ జోడీ వికెట్ తీయడంకష్టంగా మారింది.ఫిలిప్స్ తన సెంచరీనిపూర్తి చేసుకోగా, నికోల్స్ కూడా శతకాన్ని దాటి మరింత దూకుడుగా ఆడాడు. వీరిద్దరి భాగస్వామ్యం 216 పరుగులకు చేరిన తర్వాత ఆకాశ్ దీప్ కీలక బ్రేక్ ఇచ్చాడు. 118 పరుగులు చేసిన ఫిలిప్స్‌ను బౌల్డ్ చేశాడు. అనంతరం వచ్చిన నాథన్ స్మిత్‌ను ప్రసిద్ధ్ కృష్ణ ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు పంపాడు. కైల్ జేమీసన్‌ను ఆకాశ్ దీప్ బౌన్సర్‌తో ఇబ్బంది పెట్టి క్యాచ్ అవుట్ చేశాడు. ఆ తర్వాత జస్ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ మిగిలిన వికెట్లు తీశారు. బుమ్రా మూడు వికెట్లు పడగొట్టగా.. ఆకాశ్ దీప్ రెండు, కాంబోజ్ రెండు, ప్రసిద్ధ్ కృష్ణ ఒక వికెట్ సాధించారు. దీంతో న్యూజిలాండ్ 121 ఓవర్లలో 368 పరుగులకు ఆలౌటైంది. నికోల్స్ 175 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

యశస్వి జైస్వాల్ వీరవిహారం..

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ మంచి ఆరంభాన్ని అందించారు. న్యూజిలాండ్ పేసర్లు మ్యాట్ హెన్రీ, కైల్ జేమీసన్, జాకబ్ డఫీ కట్టుదిట్టంగా బౌలింగ్



చేసినా భారత బ్యాటర్లు నిలకడగా ఆడారు. జైస్వాల్ దూకుడుగా ఆడుతూ 89 బంతుల్లో 85 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు ఉన్నాయి. సెంచరీకి చేరువైన అతడిని మ్యాట్ హెన్రీ వికెట్ కీపర్ టామ్ బ్లుండెల్ క్యాచ్‌గా పెవిలియన్‌కు పంపాడు. మరోవైపు రాహుల్ మాత్రం బాధ్యతాయుతంగా ఆడుతూ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతడికి తోడుగా వచ్చిన దేవదత్ పడిక్కల్ కూడా వికెట్ కాపాడుకుంటూ ఆడాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 39 ఓవర్లలో వికెట్ నష్టానికి 159 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ 52, పడిక్కల్ 16 పరుగులతో క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ కంటే భారత్ ఇంకా 209 పరుగులు వెనుకబడి ఉంది. మొత్తంగా రెండో రోజు భారత బ్యాటర్లు మంచి పోరాటం చేసినప్పటికీ.. నికోల్స్, ఫిలిప్స్ భారీ భాగస్వామ్యం కారణంగా న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో పటిష్ఠ స్థితిలో నిలిచింది.

రాత్రి నుంచి ఫోన్‌లు వస్తూనే ఉన్నాయి: అల్లు అరవింద్



ఒక మంచి సినిమా తీస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని మరోసారి రుజువైందని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. ఆయన నిర్మించిన 'ఆకాశంలో ఒక తార' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్‌లో అల్లు అరవింద్ మాట్లాడారు. "నిజాయతీగా తీస్తే జనాలు ఆదరిస్తారు అనే నమ్మకంతో ఈ సినిమా రూపొందించాం. మేం అనుకున్న దానికి 10 రెట్లు ఎక్కువ స్పందన వచ్చింది. ఇండస్ట్రీలో ఇన్నేళ్ల అనుభవం ఉన్న నాకు ఈ అనుభూతి చాలా ఆశ్చర్యంగా ఉంది. రాత్రి ప్రీమియర్స్ పడినప్పటి నుంచి ఫోన్‌లు వస్తూనే ఉన్నాయి. దీన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. నేను అశ్వనీదత్‌తో ఇప్పటి వరకూఏడు సినిమాలు చేశాను.వాళ్ల అమ్మాయి స్వప్న కూడా చాలా గొప్పగా ఆలోచిస్తుంది. ఈ సినిమా కోసం చాలా కష్టపడింది" అని అల్లు అరవింద్ తెలిపారు. త్వరలోనే మరో సక్సెస్

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com